**కథ**

**వయసు వేడిలో తాము ఏం చేస్తున్నామో తెలీకుండా పొరపాట్లు చేయడం యువతీ యువకులకు సహజం. కొన్నిసార్లు మాత్రమే ఆ పొరపాట్లు చిత్రంగా మంచి ఫలితాన్నిస్తాయి.**

# ఒకరికి ఒకరు

పొరపాటుతో ఎంతో సిన్సియర్‌గా పెళ్ళికి ముందే తమ ప్రేమకథను కాబోయే భర్తకు విన్పించింది ప్రతిమ. అతనూ అదే వయసు వేడిలో ఉన్నందు వల్ల సాధ్యాసాధ్యాల గురించి ఆలోచించలేక ప్రామిస్ చేసేసాడు పొరపాటుగా.

ఆ ఇద్దరి పొరపాట్లూ చివరికెలా పరిణమించాయంటే...

★ ★ ★

అమ్మలక్కల కిలకిలలతో తలెత్తిచూశాడు ప్రణయ్.

తెల్లటిచీరలో మల్లెపూల జడతో ఎర్రబడ్డ చెక్కిళ్ళతో బాపుబొమ్మని స్ఫురిస్తూ నిలబడి ఉంది ప్రతిమ.

'ఈమె నా భార్య నా స్వంతం' అన్న భావన రాగానే అతనిలో ఆనందం కెరటంలా విరుచుకుపడింది. ఆమె నడుము చుట్టూ చేయి వేసి మంచం దగ్గరకు నడిపించుకు వచ్చాడు. తన కాళ్లకు నమస్కరించబోయే ఆమె ప్రయత్నాన్ని వారిస్తూ దగ్గరికి తీసుకున్నాడు. పగడాల్లా ఎర్రగా మెరుస్తూన్న పెదవుల వంక చూస్తూ తన పెదవులతో అందుకోబోయాడు. ఆమె ముఖం ప్రక్కకు తిప్పుకునేసరికి పంతంగా తన కౌగిలి బిగించి గాఢంగా చుంబించాడు. దాంతో ఆమెలోనూ వింత సంచలనం.

తలుపు చప్పుడవ్వడంతో ఈ లోకంలోకి వచ్చాడు ప్రణయ్. శోభనం గదిలో మంచం మీద తనొక్కడే కూర్చుని ఉన్నాడు. 'అంటే తనింతసేపూ కలగన్నాడా? ఎంత విచిత్రం. తను మనసారా ప్రేమించింది నవీనను. మరెందుకు తను కలలో ప్రతిమతో సరాగాలాడుతున్నాడు. పెళ్లిలో చాలాసార్లు ప్రతిమను స్పర్శించాల్సి వచ్చింది. ఆ చిరుస్పర్శలు తనలో ఈ చపలత్వాన్ని కల్గించాయా?' అంటూ తలపట్టుకున్నాడు ప్రణయ్.

ప్రతిమ చిన్నగా దగ్గడంతో తల విదిల్చి చూశాడు. ఎప్పుడు గదిలోకి వచ్చిందోగానీ బొమ్మలా నిలబడి ఉంది. తన చూపులతో చూపు కలపగానే ఆమె కళ్లలో భయం తొంగిచూసింది. మొదటి రాత్రి పెళ్ళికూతురు కళ్లలో కన్పించాల్సిన సిగ్గు, భయం, ఆనందం, ఆరాటం ఏవీ లేవు.

ఆమె భయాన్ని పోగొట్టేందుకు చిర్నవ్వు నవ్వుతూ. ''రండి ప్రతిమా నన్ను చూసి భయపడాల్సిందేం లేదు. మీ మనసేంటో ముందే చెప్పారుగా. నిజం చెప్పనా. మీ నిజాయితీకి చాలా ఇంప్రెస్ అవుతున్నాను. అతనికి మిమ్మల్ని పదిలంగా అప్పగిస్తాను. ప్రామిస్. నా మాట నమ్మండి. కొన్నిరోజులు పట్టొచ్చు. అంతవరకూ మనం ఎవరికీ అనుమానం కల్గకుండా ప్రవర్తించాలి. మరి నాతో కోపరేట్ చేయకతప్పదు'' అన్నాడు ప్రణయ్.

అతని గొంతులో ధ్వనిస్తున్న సిన్సియారిటీకి ఆమె మనసు నెమ్మదించింది.

ఒక్కసారిగా వంగి అతని కాళ్లకు నమస్కరించింది.

''ఏంటిది?'' కంగారుగా కాళ్ళని వెనక్కి తీసుకుంటూ అన్నాడు ప్రణయ్.

''నా ఫ్రెండ్ ఏవేవో చెప్పి నన్ను చాలా భయపెట్టింది. కానీ నేననుకున్నట్టు మీరు చాలా చాలా ఉదాత్తమైనవాళ్ళు'' అంది ఆనందంగా లేచి నిలబడుతూ.

మంచి పొడగరేమో లేచి నిలబడగానే తన తలకి దగ్గరగా వచ్చిన ఆమె మొహం ఎర్రగులాబీ మొగ్గలాంటి నోరూ మెరుస్తున్న ఎర్రటి పెదవులూ అతి చేరువలోకి రాగానే ఒక్క క్షణంపాటూ నిగ్రహం కోల్పోతానేమోనన్న భయం కల్గింది ప్రణయ్‌కి.

తనని తాను సంభాళించుకోవడం కోసం చటుక్కున మంచంమీద కూర్చొని అంకెలు లెక్కపెట్టుకోసాగాడు మనసులోనే. అసలే తనెంతో ఉదాత్తుడు ఆమె దృష్టిలో. తనలాగే నిలిచిపోవాలంటే ముందు నిద్రాదేవి శరణు వేడక తప్పదు అనుకుంటూ ''ఓకే గుడ్‌నైట్. మీరు ఆ మంచం మీద పడుకోండి. నేను అలా బాల్కనీలో అమ్మో వద్దొద్దు ఆ కార్పెట్‌మీద పడుకుంటాను'' అంటూ తన ఫ్రెండ్‌ని అడిగి తెచ్చుకున్న స్లీపింగ్ పిల్‌ని ప్రతిమ చూడకుండా మింగి క్షణాల్లో నిద్రలోకి జారుకున్నాడు ప్రణయ్.

భయంగా అతన్నే గమనిస్తూ నిద్ర నటిస్తున్న ప్రతిమ అతని క్రమబద్ధమైన శ్వాసనిశ్వాసల్ని గమనిస్తూ నిశ్చింతగా నిద్రలోకి జారుకుంది.

తెల్లవారింది. పక్షుల కుహుకుహురావాలతో మెలకువ వచ్చిన ప్రణయ్‌కి రాత్రి జరిగిందంతా గుర్తొచ్చింది. లేచి మంచం వైపు చూశాడు. పావురంలా జరిగి ముడుచుకుని పడుకుని ఉన్న ప్రతిమని ఎలా లేపాలో తెలీక పక్కనున్న మాగజైన్‌తో తట్టిలేపాడు.

బద్ధకంగా కళ్ళు తెరిచి చూసింది ప్రతిమ. ఆ కళ్ల మీద ముద్దు పెట్టుకోవాలన్పించిందతనికి. వెంటనే తన కళ్ళు తిప్పుకుని ''ఎనిమిదిన్నర దాటింది. ఇక లేస్తే బాగుంటుంది'' అన్నాడు.

దాంతో ఒక్కసారిగా ఈ లోకంలోకి వచ్చింది ప్రతిమ. ముందో క్షణం పాటూ తనెక్కడున్నదీ అర్థంకాలేదు. అలంకరించిన మంచాన్ని గదిని చూడగానే పూర్తిగా ఈ లోకంలోకి వచ్చింది. టక్కున లేచి వెళ్ళబోయింది. కంగారుగా ఆమె చేతినందుకున్నాడు ప్రణయ్. చురుక్కున చూసిందామె.

''ఆహా...అది కాదు. మీరు..మీరిలాగే వెడితే ఎలా?'' అంటూ ఆమె నుదుటిమీది జుట్టుని చిందరవందరగా చేసి, పూలజడలోని పూలని లాగి, మంచం మీద వేసి ఆమె వంక పరీక్షగా చూసి ''ఆఁ..ఇప్పుడు మీరెళ్ళవచ్చు'' అన్నాడు.

చిత్తరువులా అయిపోయిన ప్రతిమలో చలనం వచ్చింది.

మంచంమీద హృదయాకారంలో అమర్చిన పూలని చెదరగొట్టి, మంచానికి కట్టి ఉన్న పూలదండని డిస్టర్బ్ చేస్తున్న ప్రణయ్ ఉద్దేశ్యం అర్థమై సిగ్గుతో ఆమె బుగ్గలు ఎర్రబడ్డాయి. దాంతో ఇక తన వంతుగా చీరని నలిగినట్లుగా చేసుకుని గుమ్మం బైటకు కాలుపెట్టింది ప్రతిమ.

★ ★ ★

''అమ్మాయ్ ప్రతిమా! కాఫీ చాలా బాగా కలిపావ్. ఘుమఘుమలాడుతోంది. మా పెళ్లై ముప్పై ఐదేళ్ళు అవుతున్నా మీ అత్తగారెపుడూ ఇలా ఇవ్వలేదు'' అన్నాడు పరంధామం భార్యని ఆటపట్టించాలని.

''నిజమే. మరి నేను రోజూ ఇచ్చేది టీ అయితే కాఫీ వాసనెలా వస్తుంది'' అంది జానకి నవ్వుతూ.


''అబ్బో! కోడల్ని పొగిడితే దేవిగారికి కోపం వస్తుందనుకుంటే నవ్వుతూ బాగానే రిటార్ట్ ఇచ్చావే'' అంటూ జానకి బుగ్గమీద చిటికేశాడతను.

''అవ్వ కోడలి ముందు ఈ వేషాలేంటి బాబూ!'' అంటూ చిరుకోపాన్ని నటిస్తూ, ఫ్రిజ్ వైపు తిరిగింది జానకి.

వాళ్ళ సరాగాలు ప్రతిమకి ముచ్చట కల్గించాయి. ఎంతో గంభీరంగా ఉండే తన తండ్రి గుర్తొచ్చాడు. అమ్మ బ్రతికి ఉంటే నాన్న కూడా ఇలా సరదాగా, ఉత్సాహంగా ఉండేవాళ్ళేమో. తనకి తెలిసిన నాన్న ఎప్పుడూ గంభీరస్వరూపుడే. అందుకే తండ్రికి ఆమడ దూరంలో ఉండడం అలవాటయింది.

''వదినా...ఓ వదినా నా కాఫీ ఏది?'' భుజం తడుతూ అడిగింది ఆడబడుచు సుమ. ఆ పిల్లను చూస్తోంటే చెల్లెలు నీలిమ గుర్తొచ్చి 'ఏం చేస్తోందో సరిగ్గా కాఫీ కలపడం చేతకాదుదానికి. నాన్నకేమో తన చేతి కాఫీ ఇష్టం' అనుకుంటూ మళ్ళీ ఆలోచనలో పడింది ప్రతిమ.

''ప్రతిమా నిన్నే! కాఫీ ఏదని నేనూ, సుమా అడుగుతూ ఉన్నా విన్పించుకోవడం లేదేంటి? అప్పుడే మనసు పుట్టింటికి చెక్కేసిందా?'' ఆమె కళ్ళముందు తన చేతివేళ్ళని తమాషాగా ఆడిస్తూ అడిగాడు ప్రణయ్.



ఉలిక్కిపడి అటు తర్వాత సిగ్గుపడి కాఫీని కప్పుల్లోకి వంచసాగింది.

''సుమా! నీ కాఫీ కప్ ఇదుగో, ప్రతిమా మనకి మన గదిలోకి ఆ కాఫీలు పట్టుకొచ్చెయ్. నువ్వూ త్రాగినట్టు లేదు'' అంటూ బెడ్ రూంలోకి వెళ్ళాడు ప్రణయ్.

అది చూసి ముసిముసిగా నవ్వుతోన్న అత్తగారిని చూస్తోంటే ప్రతిమకి సిగ్గేసింది. మనసులో ప్రణయ్ మీద కోపం కూడా వచ్చింది. దాన్ని దాచుకుంటూ రెండు కాఫీ కప్పుల్ని తీసుకుని తమ బెడ్‌రూంలోకి వెళ్ళింది.

''ప్రతిమా! నువ్విలా బెరుగ్గా, పరాయిగా ఉంటే అమ్మకి అనుమానం వస్తుంది. మా అమ్మా నాన్న ఇప్పటికీ పొద్దుట ఎంత పని ఉన్నా కాఫీ, టిఫిన్‌లప్పుడు ఒకర్నొకరు పలకరించుకుంటూ సరదాగా గడుపుతారు. నీ ఇంట్లో ఇలా ముభావంగా ఉంటావా? ఉండవు కదా. అందుకే పొద్దుట నాతో పాటూ కాఫీ త్రాగాలి. టిఫిన్ చేయాలి. మధ్యాహ్నం కలిసి తినడం ఎలాగూ కుదరదు ఆఫీస్ మూలంగా. రాత్రికి కలిసి భోంచేయాలి. ఓకేనా'' అన్నాడు ప్రణయ్.

తలూపింది ప్రతిమ. అప్పుడామెని చూస్తే రెండో తరగతి చదివే పసిపిల్లలా అనిపించిందతనికి.

''బొమ్మలా బాగానే తలూపుతున్నావ్ గానీ కాస్త మాట్లాడడం నేర్చుకో మరి'' అంటూ ఆమె తల నిమిరి వెళ్ళిపోయాడు ప్రణయ్ బాత్‌రూంలోకి.

ఒళ్ళంతా ఝుల్లుమంది ప్రతిమకి ఆ చిరుస్పర్శకే. పరుగున కిచెన్‌లోకి వెళ్ళింది కల్గిన ఉద్విగ్నతని అణుచుకుంటూ.

'ఏంటిలా అయింది? ఒకవేళ మనోహర్ తనని స్పర్శించినా ఇలాగే అయ్యేదా? ఏమో' అనుకుంది.

వాలి హిరణ్మయీదేవి

మనోహర్ గుర్తుకురాగానే మనసంతా భారంగా అయింది. తన ఉద్యోగప్రయత్నాలు ఫలిస్తేగానీ రానని చెప్పి వెళ్లాడు. ఇంతలో సడెన్‌గా తండ్రి తనని సంప్రదించకుండానే పెళ్ళి కుదిర్చేశాడు. తండ్రంటే ఉన్న భయంతో పెదవి విప్పలేకపోయింది. మనోహర్ అడ్రస్ తెలీక అతనికి విషయం వివరించలేకపోయింది. తను మౌనం వహించడం వల్ల పెళ్ళి జరగడం, అత్తగారింటికి వచ్చేయడం

## ప్చ్..పాపం

సినిమా తారలు కొందరికి షాపింగ్‌కి వెళ్లడం భలే సరదా. అయితే తాము షాపింగ్‌కి వెళ్ళినప్పుడు తమని అంతా తనివి తీరా చూడాలనుకుంటారు. అనుకున్నదానికి వ్యతిరేకంగా జరిగితే వారి స్పందన ఎలా ఉంటుంది. ఇలాంటి అనుభవమే అమీషా పటేల్‌కి ఎదురైంది. జ్యూయలరీ షాప్‌కి వెళ్ళిన అమీషాని ఎవ్వరూ సరిగా పట్టించుకోలేదట. క్యాజువల్స్‌తో మేకప్ ఏమీ లేకుండా చాలా సాదాసీదాగా వెళ్ళిన అమీషాకిది కొత్త అనుభవమే. అంతేకాదు జ్యూయలరీ షాప్ పక్కనే ఉన్న గార్మెంట్స్ షాప్‌లో కూడా అచ్చం ఇలాంటి అనుభవమే చవిచూడాల్సి వచ్చిందిట. అక్కడ ఉన్న సేల్స్ గర్ల్స్ ఈమెని 'ఎవరు మీరు?' అని అడగడంతో ఈమె ఖంగుతింది. సినిమా తారలు తమని తాము పరిచయం చేసుకోవాల్సి రావడం నిజంగా దురదృష్టమే మరి.

జరిగింది.

తమ ఇద్దరికీ ఏకాంతం కల్పించాలని అత్తగారు తామిద్దర్నీ విడిగా పంపడం వల్ల దార్లోనే ప్రణయ్‌కి తన ప్రేమ ఉదంతం చెప్పేసింది. ఏ భయంతోనైతే తన తండ్రికి పెదవి విప్పి చెప్పలేకపోయిందో అలాగే భర్తగా అతడేం చేస్తాడోనన్న భయంతో గబగబా తమ ప్రేమకథని చెప్పేసిందే గానీ అతనెలా ఫీలవుతాడోనని మరో ప్రక్క భయపడింది. అయితే అందుకు భిన్నంగా అతనిలో అదోలాంటి రిలాక్స్ కన్పించింది. పైగా మనోహర్ జాడ వెదికి మరీ తనని అతనికి అప్పగిస్తానని మాట ఇవ్వడం మరింత ఆశ్చర్యాన్ని కల్గించింది.

'కేవలం తనని ఊరడించడానికి చెప్పాడా? మరెందుకు చెప్పాడు?' అన్న ఆలోచన ఆమెని వదలడం లేదు. 'ఈ నిగ్రహం ఎంతకాలం ఉంటుంది, ఉండగలదు?' అనుకుంది కూడా.

''రా వదినా అందరం కలిసి టిఫిన్ చేద్దాం'' అంటూ వచ్చింది ఆడబడుచు సుమ. ప్రతిమ బెడ్‌రూం వైపు చూడడంతో తనూ తొంగిచూసి-

''ఓ మీరిద్దరూ మీ గదిలోనే తినండి'' అంటూ రెండు టిఫిన్ ప్లేట్లు అందించింది నవ్వుతూ. వాటినందుకుని తమ గదిలోకి వెళుతున్న ప్రణయ్‌ని అనుసరించక తప్పలేదు ప్రతిమకి.

'అంతా ఏమనుకుంటున్నారో ఏంటో. ఈయనేంటి ఇలా మాటిమాటికీ రూంలోకి పిలుస్తున్నాడు' అనుకుంటూ తలొంచుకుని గబగబా ఇడ్లీ తినసాగింది ప్రతిమ.

ఆమెనలా చూస్తోంటే నవ్వుని ఆపుకోలేక గట్టిగా నవ్వేశాడు ప్రణయ్. తలెత్తి చూసింది ప్రతిమ బెరుగ్గా.

''మీ నాన్నతో చెప్పలేని విషయాన్ని నాతో అంత ధైర్యంగా చెప్పింది ఈ నువ్వేనా? అన్న అనుమానం వచ్చి నవ్వొచ్చిందంతే'' అన్నాడు సంజాయిషీగా.

''అమ్మ మా చిన్నతనంలోనే పోయింది. దాంతో నాన్నగారి మోహాన చిరునవ్వు అన్నది లేకుండా పోయింది.



ఎప్పుడూ నిర్వేదంగా గంభీరంగా ఉండే నాన్నతో ఏం చెప్పాలన్నా చెల్లికీ నాకూ తగని భయం. ఇక మీతోనైనా ఏమీ చెప్పకుంటే మీరు త్వరపడి నన్నేం చేస్తారోనని..'' అంటూ ఆగిపోయింది ప్రతిమ.

నిట్టూర్చాడు ప్రణయ్.

ధైర్యం లేక ఆమె చెప్పలేకపోయింది. ధైర్యం ఉండీ తనేం చేయగలిగాడు గనుక. తండ్రికొచ్చిన మైల్డ్ హార్ట్ ఎటాక్‌కి, తల్లి కన్నీటికి లొంగిపోయాడు. ముఖ్యంగా నవీన నిర్ణయం తెలీక అల్లాడిపోయాడు. తండ్రి ''మంచి సంప్రదాయపు ఇంట్లోని పిల్లంటూ'' ప్రతిమ సంబంధం ఖాయం చేసినప్పుడు వెళ్ళి నవీనకు తన మనసేంటో తెలియజేద్దామని వెడితే ఆమె చెప్పాపెట్టకుండా వాళ్ళక్క దగ్గరికి అమెరికా వెళ్లడం వల్ల ఇక గత్యంతరం లేని పరిస్థితుల్లో ప్రతిమ మెళ్ళో మూడు ముళ్ళూ వేయక తప్పలేదు. 'మనసొకచోట- మనువొకచోట' అంటూ తబ్బిబ్బు పడుతుంటే ప్రతిమ తన ప్రేమ విషయం చెప్పడం, ఆమె కన్నీటిని చూడలేకనైతేనేం తమ ఇద్దరి బాధ ఒకటనైతేనేం ఆమె ప్రియుణ్ణి వెదికి తెచ్చి ఆమెకప్పగిస్తానని మాట ఇచ్చాడు గానీ ఇప్పుడది సాధ్యమయ్యే పనేనా అన్పిస్తూ ఉంది. ఎంతకాలమని నిద్ర మాత్రలు వేసుకోగలడు?

''ఏంటలా అయిపోయారు? ఏమన్నా తప్పుగా మాట్లాడానా?'' అని అడిగింది ప్రతిమ గిల్టీగా ఫీల్ అవుతూ.

''అబ్బే. ఏంలేదు. ఏదో గుర్తుకొచ్చింది. అంతే'' అన్నాడు ప్రణయ్.

చూస్తూండగా వారం గడిచిపోయింది.

ఆరోజు ఆఫీస్‌కి వెళ్లగానే ప్రణయ్ కొలీగ్ రవి చెప్పాడు నవీన తనకి ఎయిర్‌పోర్ట్‌లో కన్పించిందని.

వెంటనే ఫోన్ చేశాడు ప్రణయ్. 'ఇంట్లో లేదని' జవాబొచ్చింది మూడుసార్లు చేసినా. నవీన తనని తప్పించుకునేందుకే అలా చేస్తోందన్పించి ఆ సాయంత్రం నవీన ఇంటికి వెళ్ళాడు.

పనిమనిషి వచ్చి చెప్పింది 'నవీన ఇంకా అమెరికా నుండే రాలేదని'. దాంతో అర్థమైందతనికి ఆమె ఇంట్లో ఉండే లేదని నాటకం ఆడుతోందని. తమ పెళ్ళి విషయం తెలిసి కోపం వచ్చి అలా చేస్తోందా నన్న భయం కలిగింది. ఇప్పుడు తమ దాంపత్య జీవితం ఒక నాటకం అని చెప్పినా నమ్ముతుందో, లేదోనన్న అనుమానమూ కల్గింది.

★ ★ ★

''ప్రతిమా...ప్రతిమా'' ప్రణయ్ బాత్‌రూంలోకి వెడుతూ అరిచాడు. దాంతో ఒక్క పరుగున వెళ్లింది ప్రతిమ.

''నీళ్ళు పెట్టేది లేదా? స్నానం చేయాలి'' అన్నాడతను.

'రోజూ తనేగా నీళ్ళు పెట్టుకునేది ఇవాళేమయింది' అనుకుంటూ వెళ్ళి ఆ పనిచేసింది.

రెండు నిముషాలన్నా గడవకముందే మళ్ళీ ''ప్రతిమా..ప్రతిమా'' అంటూ అరుపులు.

'ఈసారేం చేయాలో' అనుకుంటూ బాత్‌రూం దగ్గరికి పరుగున వెళ్ళిందామె.

''టవల్ మర్చిపోయాను పట్రా'' అన్నాడు ప్రణయ్ గట్టిగా.

''ఇదుగోండి'' అంటూ టవల్ అందించబోగా దాన్నందుకోడానికి తలుపు తెరిచాడు ప్రణయ్. అండర్‌వేర్ మీదున్న అతన్ని చూస్తూనే సిగ్గుతో తలదించుకుంది.

''అలా స్టాండ్ మీద వెయ్'' అంటూ అటు తిరిగి షవర్ ఆన్ చేశాడు ప్రణయ్.

ఒక్కసారిగా పడ్డ నీళ్ళకి తుళ్ళిపడి గబుక్కున కదలబోయిన ప్రతిమ కాలుజారి పడబోయింది. చటుక్కున ఆమెని పట్టుకున్నాడు ప్రణయ్. దాంతో అతని కౌగిట్లో ఇమిడిపోయింది. అపూర్వమైన పెన్నిధి దొరికినట్టు తనని మరింత దగ్గరగా హత్తుకుంటున్న అతడిని వదిలించుకుని అదురుతోన్న గుండెలతో పరుగున వంటింట్లోకి వెళ్లింది ప్రతిమ. ఒళ్ళంతా గిలిగింతలు చెలరేగాయి.

అక్కడే ఉన్న జానకి ప్రతిమని చూస్తూనే కొడుకు చేసిన నిర్వాకాన్ని ఊహించుకుని మురిపెంగా, నవ్వుతూ ''మీ మావగారూ ఇంతే.- అవకాశం దొరకాలే గానీ'' అంది.

ఆ మాటలతో మరింత సిగ్గు ముంచుకొచ్చింది ప్రతిమకి. దాంతోపాటే తెలీకుండా కన్నీరు కూడా.

ఆరోజంతా ప్రతిమకి మాటిమాటికీ అతని స్పర్శ గుర్తొచ్చి ఒళ్ళంతా వింతవింత పులకింతలు కల్గినా మరు నిముషంలోనే 'తన మనసంతా మనోహర్ నిండి ఉండగా ఈ పులకింతలేంటని' గిల్టీగా ఫీలయింది.

'ప్రణయ్ స్పర్శ తనకెందుకింత గిలిగింతలు కల్గిస్తోంది?'

ఒకవేళ మనోహర్ స్పర్శ అలవాటయి ఉంటే ప్రణయ్ స్పర్శ అసహ్యంగా తోచి ఉండేదా? మనోహర్‌తో తనకెలాంటి సాన్నిహిత్యం లేకపోవడమే ఈ పులకింతలకు కారణమా? ఏదేమైనా ప్రణయ్‌లో ఏదో మార్పు వస్తోంది' అని ఆలోచిస్తూ ఉండిపోయింది. ఆ మార్పు తనలోనూ రావడం భయం కల్గిస్తోంది.

'ఘడియయేని ఇక విడిచిపోకుమా' అంటోంది తన హృదయం మరోప్రక్క అతడి రాక కోసం. వెళ్లిందగ్గర్నుండి ఎదురు చూపే.

★ ★ ★

ఆ రాత్రి ప్రణయ్ బెడ్‌రూంలోకి రాగానే ''మీరేమైనా అనుకోండి. ఇక మీదట నేనీగదిలో పడుకోను'' అంది కోపంగా ప్రతిమ.

''సారీ ప్రతిమా! ఏంటో తెలీని మైమరపు కల్గిందా క్షణంలో. ప్లీజ్ నువ్వు వేరే రూంలో పడుకోవద్దు. నిన్న అమ్మ, నాన్నతో- 'ఇప్పటికీ మీరేమో నా వెనుకెనుకే తిరుగుతుంటారు. వీళ్లిద్దరూ అలా ఉండరేంటో' అంటోంటే వినే నిన్ను బాత్‌రూంలోకి పిలిచాను. మన మధ్య 'చనువున్నట్లు' వాళ్ళు భావించాలని. కానీ అదేంటో అనుకోకుండా అలా అయింది. అమ్మానాన్నలకి ఇంకా ఆస్కారమిచ్చేటట్లు వేర్వేరు పడకలొద్దు..ప్లీజ్'' అన్నాడు ప్రణయ్.



''వేర్వేరు పడకలొద్దు అంటూనే ఇలాగైతే ఎలా? అసలు మీరు మనోహర్ కోసం ప్రయత్నిస్తున్నారా?'' అంది తీవ్రంగా.


ఆమెలో అర్థంగాని కోపం తలెత్తింది. అతడు తన అందానికి భ్రమసి గాక, కేవలం తల్లిదండ్రుల కోసం మాత్రమే తనని దగ్గరికి తీసుకున్నాడని వినగానే కల్గిన బాధ. అది స్ఫురించగానే ఆమె ఉక్కిరిబిక్కిరి అయింది. ప్రణయ్ సాంగత్యాన్ని తనిలా మనసా, వాచా కోరుకోవడం ఏంటని? మళ్లీ ఇంకో భయం కూడా తలెత్తింది. ప్రణయ్ అందానికి, మంచితనానికి తను కరిగిపోవడం వల్ల మనోహర్ మీది ప్రేమ ఆవిరి అవుతుందేమోనని. లేకుంటే ప్రణయ్‌కి కొంచెం బాగా లేకున్నా తన ప్రాణం అల్లాడిపోతుందెందుకు?

నిజంగానే మనోహర్ జాడ తెలిసి తనని


## ఆనందం

**తా**రలకి ఆనందం ఎప్పుడొస్తుంది? తాననుకున్నది సాధించినప్పుడో, లేదంటే తన సినిమా హిట్ అయినప్పుడో. అజయ్ దేవగన్ సోదరుడు అనిల్ దేవ్‌గన్ నిర్మిస్తున్న కొత్తచిత్రంలో అజయ్ సరసన నటిస్తున్న దియామీర్జా ఆనందానికి హద్దులే లేవిప్పుడు. ఎందుకంటే ఆమెకి ఎప్పటినుంచో అజయ్‌తో కలిసి నటించాలని ఉందిట. ఆ కోరిక ఇన్నాళ్ళకి నెరవేరబోతుండడంతో దియా కళ్ళు ఆనందంతో వర్షిస్తున్నాయి. ఇప్పటివరకూ ఆమె నటించిన సినిమాలు అంతగా సక్సెస్ కాలేదు. 'అజయ్‌తో నటించడం అంటే నాకెంతో ఇష్టం. నా కోరిక ఇంత త్వరగా తీరుతుందని అనుకోలేదు' అంటోంది. ఉత్తమనటుడు అజయ్‌తో కలిసి నటించాకైనా ఈమె స్టార్ తిరుగుతుందేమో చూడాలి.

ప్రణయ్ అతడికి అప్పగిస్తే తను వెళ్లగలదా? వెడితే పుట్టింటి పరువు ఏంకావాలి? తన చెల్లి పెళ్ళి జరుగుతుందా? ముందు పరువు, ప్రతిష్టలకే ప్రాణమిచ్చే తండ్రి ప్రాణాలతో ఉండగలడా? తననెంతగా అభిమానిస్తున్న అత్తమామలు, ఆడబిడ్డా, మరిది ఎలా ఫీలవుతారు? ఇందర్ని కాదనుకుని వెళ్లినా మనోహర్ తల్లిదండ్రులు, బంధువులూ తమ పెళ్ళిని అంగీకరిస్తారా?' అంటూ ఆలోచనలో పడింది ప్రతిమ.




తన ఆలోచనల్లోంచి తేరుకుని చూసేసరికి ప్రణయ్ కన్పించలేదు. పరకాయించి చుట్టూ చూస్తే బాల్కనీలో చలికి వణుకుతూ ముడుచుకుని ఉన్న ప్రణయ్ కన్పించాడు. దాంతో ఆమె కళ్లల్లో నీళ్ళు చేరాయ్. బెడ్‌షీట్ తీసుకెళ్ళి అతనికి కప్పి అతనికి కొంచెం దూరంలో తనూ పడుకుంది.



★ ★ ★

''నవీనా! ఇన్ని రోజులూ దొరక్కుండా తప్పించుకున్నావ్. అతి ప్రయత్నం మీద నిన్ను కలిసి, ఇంత గొంతు చించుకుంటున్నా నువ్వేంటి ఇలా మాట్లాడుతున్నావ్? నామీద ప్రేమనేది లేదా? లేనప్పుడు నాతో అలా అంత చనువుగా ఎలా తిరిగావ్?'' మొహం ఎర్రబడగా ఆవేశంతో అడిగాడు ప్రణయ్.

''అబ్బా! అదంతా మరిచిపో. ఎలాగూ నీకు పెళ్ళయిందిగా. ఎంజాయ్ ఇట్. ఏదో వయసులో ఉన్నాం. ఎంజాయ్ చేశాం. అదే పట్టుకుని పాకులాడతావెందుకు? ఇదుగో సూటిగా చెబుతున్నా. నాకు అమెరికా లైఫ్‌స్టయిల్ నచ్చింది. మా అక్క నాకో మ్యాచ్ చూసింది. నువ్విక్కడ సంవత్సరం పాటు కష్టపడి పనిచేసింది అతనక్కడ ఆర్నెలల్లో సంపాదిస్తాడు. నువ్వూ ఫారిన్‌కొచ్చి అక్కడేదో జాబ్ చేసి సంపాదిస్తావన్న ఆశతో అంతగా ఆస్తిపాస్తులు లేని నిన్ను ప్రేమించాను. నువ్వేమో మా నాన్నగారికి హార్ట్ ట్రబుల్, ఇక్కడుండక తప్పదని చెప్పేశావ్. అందుకే నాకిష్టమైన జీవితాన్ని నేను సెలెక్ట్ చేసుకున్నాను. అయినా ఆడపిల్లని నాకే లేని సెంటిమెంట్, బాధా నీకెందుకు? హాయిగా పెళ్ళాంతో కాపురం చేసుకో'' తేలిగ్గా అంది నవీన.

''అయితే మన ప్రేమ..అంతా వట్టిదేనంటావా?'' హర్టవుతూ అడిగాడు ప్రణయ్.

''ఓకే బాబా! మన ప్రేమ సారీ నీ ప్రేమ నిజమైనదే అయితే నువ్వు నా సుఖం కోరుకోవాలి. నా ఇష్టాన్ని మన్నించాలి. అంతే'' అంది గుడ్‌బై చెప్పి వెళ్ళిపోతూ.

నిర్ఘాంతపోయి నిలుచుండిపోయాడు ప్రణయ్. ప్రేమ వైఫల్యం, బాధ రుచి చూసిన అతను ఇక తాత్సారం చేయకుండా మనోహర్ కోసం తీవ్రప్రయత్నాలు చేయసాగాడు. ఇంతలో ప్రతిమకి టైఫాయిడ్ రావడం, ఆమెకి తగ్గేదాకా సేవలు చేయడంలో కొంత తాత్సారం జరిగింది.

★ ★ ★

దూరం నుండి బైక్ మీద వస్తున్న ప్రతిమా- ప్రణయ్‌లను చూస్తూనే నిటారయ్యాడు మనోహర్.

'మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా' ఉన్నారని అనుకోకుండా ఉండలేకపోయాడు.

''సారీ! లేటయ్యావూ?'' లాన్‌లో కూర్చుంటూ అడిగాడు ప్రణయ్. ''ఫర్వాలేదు'' ముభావంగా చెప్పాడు మనోహర్.

''మనోహర్. నా ఫ్రెండ్‌వని చెప్పి ఈ రెండ్రోజులూ నిన్ను మా ఇంట్లోనే ఉంచింది అంతా గ్రహిస్తావని. ఇప్పుడు చెప్పు ప్రతిమ, నువ్వూ ఎప్పుడు పెళ్ళి చేసుకుంటారో. నేను మీ దారికి అడ్డురాను. డైవోర్స్ ఇవ్వడానికి సిద్ధం'' వణుకుతున్న గొంతుని అదుపులోకి తెచ్చుకుంటూ అన్నాడు ప్రణయ్.

''ఏం.. కొత్త మోజు చాలా తొందరగా తీరినట్లుందే'' వెటకారంగా అన్నాడు మనోహర్.

వేటు తిన్నట్లు గిలగిలలాడింది ప్రతిమ మనసు.

## వెలకట్టలేనిది

'తెలుగు ప్రేక్షకుల అభిమానం వెలకట్టలేనిది. ఏదైనా టాప్ హీరో సినిమా షూటింగ్ ప్రారంభం నించి సినిమా విడుదలయ్యాక శతదినోత్సవం వరకూ వారు చూపించే అభిమానం, ఆసక్తి నన్నెంతో ముగ్ధురాలిని చేసింది'అంటోంది శ్రియ. టాలీవుడ్‌కి వచ్చిన కొద్దిరోజులకే అగ్రహీరోల సరసన నటించిన శ్రియకి ఇప్పుడెంతో హేపీగా ఉందిట. 'మెగాస్టార్‌తో నటించడం నాకెంతో తృప్తినిచ్చింది. ఇది నేను జీవితంలో ఊహించనిది. ఎందుకంటే ప్రతి హీరోయిన్‌కి ఆయా భాషల్లో టాప్ హీరోలతో నటించాలన్న కోరిక ఉంటుంది. కానీ అది త్వరగా తీరితే అంతకన్నా కావాల్సిందేం ఉంటుంది' అంటోంది.

ఒక్క క్షణం అయోమయంగా చూసి ''ఏం మాట్లాడుతున్నావో అర్థం అవుతోందా?'' తీవ్రంగా అన్నాడు ప్రణయ్.


''ఒకటి రెండురోజులు కాదు నాలుగు నెలలపాటు ఒకే గదిలో కలిసి ఉన్న మీరు పవిత్రంగా ఉన్నారంటే నమ్మాలా?'' విషపునవ్వు నవ్వుతూ అన్నాడు మనోహర్.

చేష్టలుదక్కి చూస్తుండిపోయాడు ప్రణయ్.

బాధ, కోపం, ఆవేశం, అవమానం సమపాళ్లలో కలిగిన ప్రతిమ చటుక్కున లేచి నిలబడింది. చీత్కారంగా అతని వంక చూసింది.

''ప్రేమలో నమ్మకం లేని ఈ మనిషి గాలినైనా భరించలేను. ఇచ్చిన మాట కోసం మీరెంత నిగ్రహంగా ఉన్నారో నాకు తెలుసు. ఆ పై వాడికి తెలుసు. రత్నం లాంటి మిమ్మల్ని దూరం చేసుకున్నందుకు సిగ్గుపడుతున్నాను'' అంది ఆవేశంగా.

''ప్రతిమా! కంట్రోల్ యువర్ సెల్ఫ్. మగాడిగా అతని ఫీలింగ్స్‌ని అర్థం చేసుకో'' అంటూ మనోహర్ వైపు తిరిగి ''మనోహర్ నేనేమీ ప్రతిమతో ఎలాంటి సంబంధం ఏర్పరచుకోలేదు. మీకు జాబ్ లేక వద్దంటున్నారేమో నేను సేవ్ చేసిన డబ్బంతా ఇస్తాను. దాంతో ఏదో ఒక బిజినెస్ స్టార్ట్ చెయ్. ప్రతిమను కాదనకు. నిన్న నాల్రోజుల పాటు మా ఇంట్లో ఉంచానుగా. ఎవరెలాంటి వాళ్లో గమనించలేదా'' అన్నాడు ప్రణయ్.






## చింతెందుకు?

అంత్రామాలి ఇప్పుడు అందం గురించి లెక్చర్లు ఇస్తోంది. క్రమబద్ధమైన జీవితం అలవర్చుకుంటే ఎంతవయసొచ్చినా అందంతో కట్టిపడేయడం కష్టమేం కాదంటోందామె. 'నేనెక్కువగా డైటింగ్, ఎక్సర్‌సైజ్‌లు చేస్తాను. ఎన్ని ఒత్తిడులున్నా టైంకి భోజనం చేస్తాను. సినిమా ఆఫర్ల గురించి, నా భవిష్యత్తు గురించి బెంగేం పెట్టుకోను' అంటోంది అంత్రా. రాంగోపాల్‌వర్మ కార్పొరేషన్‌కి తనకి అనుబంధం ఏమీ లేదని మరో నిర్మాతో, దర్శకుడో తనకి సినిమా ఆఫర్లు ఇస్తే వారి దగ్గర కూడా సిన్సియర్‌గా పనిచేస్తానంటోంది. వర్మ అన్నీ చూసుకుంటుంటే నీకు చింతెందుకుంటుంది అంటున్నారామె ప్రత్యర్థులు.

''ఏమాత్రం ఇవ్వగలవేంటి?'' ప్రతిమనే ఓరగా చూస్తూ అడిగాడు మనోహర్.

''అతడిచ్చినా పుచ్చుకోవడానికి సిగ్గుండాలి. ఛీ..నువ్వూ ఓ మనిషివేనా. నేను ప్రేమిస్తున్నానన్న భావనను ప్రేమించాను గానీ నిన్ను కాదు. నీలాంటి మనిషిని ప్రేమించానంటే అది ప్రేమకే అవమానం. ఆకర్షణకి, అభిమానానికి ఉన్న అంతరం నాకిప్పుడు బాగా అర్థమయింది. ప్రణయ్! మీరేంటో ఈ కొద్ది నెలల్లో బాగా అర్థం అయ్యారు. నాకోసం అతన్నంతగా ప్రాధేయపడకండి. మీరు నన్ను కాదన్నా, ఔనన్నా నా మనసా, వాచా కర్మణా మిమ్మల్నే అభిమానిస్తున్నాను. ఆరాధిస్తాను'' అంది అతనిని చుట్టుకుపోతూ.

ప్రణయ్ కళ్ళు కోటిమెరుపులు నింపుకోవడం మనోహర్ దృష్టిని దాటిపోలేదు.

చేజారిన పెన్నిధిని దొరికించుకున్నట్లుగా ఆమెని పొదివి పట్టుకుని అడుగుముందుకేశాడు ప్రణయ్.

ఆరు నెలల తర్వాత అప్పాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న మనోహర్‌కి దుఃఖం ఆగలేదు. ఇదే తనని ప్రణయ్ సంప్రదించినప్పుడు వచ్చి ఉంటే తన ప్రియమైన ప్రతిమను వదులుకునేవాడా? 'ఇక ఈ జన్మకి ఉద్యోగం రాసిపెట్టిలేదన్న నిరాశ, రెండు రోజులుగా ప్రణయ్ వాళ్ళింట్లో ఉండి ప్రతిమకు వారందరితో ఏర్పడిన అనుబంధాన్ని ప్రత్యక్షంగా చూడడంతో తనలో మొదలైన ఆలోచన ఏకమై ప్రతిమ అక్కడ ఉంటేనే సుఖంగా ఉంటుందన్న నిర్ణయానికి వచ్చేశాడు. పిచ్చి ప్రతిమ తను ఒప్పుకుంటే ఆ ఐశ్వర్యాన్ని కాలదన్నుకుని వచ్చేస్తుందని ఆమె మీద అనుమానం కల్గినట్లు మాట్లాడి ఆమె మనసు నొప్పించాడు. అంతలా అంటే గానీ తనని ద్వేషించదు. ద్వేషించి తనను పూర్తిగా మరిచిపోతేనే ఆమె కొత్త జీవితం మొదలెడుతుందని ఆమె మనసుని ముక్కలు చేశాడు.

''ఎక్కడ ఉన్నా ఆమె చల్లగా, సుఖంగా ఉండాలి. భగవంతుడింతకీ వారిద్దరికీ రాసిపెట్టి ఉంచాడు. అందుకే కాబోలు ఎవరికెవరు ఈ లోకంలో ఎవరికి తెలుసు అని అంటారు'' అని నవ్వుకున్నాడు విరక్తిగా.

✤